దీర్ఘకవిత

# ఫ్లోరోసిస్... ఫ్లోరోసిస్...



డా॥ రూప్‌కుమార్ డబ్బీకార్



**డా. రూప్ కుమార్ డబ్బీకార్:** నల్లగొండలో జననం. అక్కడే బి.యస్సీ (జియాలజీ) వరకు చదివారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఎస్సీ జియాలజీతో మూడో ర్యాంకులో ఉత్తీర్ణులయ్యారు. తర్వాత ప్రతిష్టాత్మకమైన సి.ఎస్.ఐ.ఆర్. ఫెలోషిప్‌తో "Geology and Metamorphic History of Garnetiferous Mica-Kyanite Schist Belt between Rudrampur and Tallada, Khammam Distritct, Andhra Pradesh" అనే అంశంపై 1982లో పిహెచ్.డి పూర్తి చేశారు. కర్నూలు జిల్లా జొన్నగిరి ప్రాంతంలో బంగారు నిక్షేపాలు కనుగొన్నందుకు భారత ప్రభుత్వం నుంచి "జాతీయ ఖనిజ పురస్కారాన్ని" 2000 సంవత్సరానికి అందుకున్నారు. జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో సీనియర్ జియాలజిస్టుగా పనిచేస్తూ భారతదేశమంతటా పర్యటించారు. నేల పొరల్లో దాగున్న నిక్షేపాల్ని కనుగొనే వృత్తిలో వున్న రూప్ కుమార్‌లో చిన్నతనం నుంచి ఒక సృజనాత్మక కోణం వుంది. హైస్కూలు స్థాయినించే సాహిత్యమంటే ఆసక్తి, అనురక్తి. అప్పట్నించే కవిత్వం, వచన రచనలు చదవడం రోజువారీ జీవితంలో భాగం. ఈ క్రమంలోనే కాలేజీ రోజుల్నించి కథలు, కవిత్వం రాస్తూ వచ్చారు. అవి వివిధ పత్రికల్లో అచ్చయ్యాయి. అయితే సృజనాత్మక వ్యాసాంగాన్ని 2000 సంవత్సరం తర్వాత సీరియస్‌గా చేపట్టారు. ఎక్కడ వున్నా, ఏం చేస్తున్నా సాహిత్యపరమైన ఆలోచనలే తనని నడిపిస్తాయని చెబుతారాయన. కవిత్వం, కథలు, వ్యాసాలు రాస్తూ వచ్చిన రూప్ కుమార్ తొలి పుస్తకం 'సంపెంగ లోలకం' హైకుల సంపుటి కావడం విశేషం. 2006లో 'స్వప్నశబ్దం' శీర్షికన కవితా సంపుటి వెలువరించారు. 2009లో 'హైకు సారస్వతం' వెలువరించారు. ఇప్పుడు 'ఫ్లోరోసిస్... ఫ్లోరోసిస్' దీర్ఘకవిత వచ్చింది. నల్లగొండ జిల్లాలో తీవ్రంగా వున్న ఫ్లోరోసిస్ సమస్య దీనికి ఇతివృత్తం.

# కవి ఇతర రచనలు

1. సంపెంగ లోలకం
2. స్వప్న శబ్దం
3. హైకు సారస్వతం

దీర్ఘకవిత

# ఫ్లోరోసిస్... ఫ్లోరోసిస్...

డా॥ రూప్‌కుమార్ డబ్బీకార్

పాలపిట్ట-బుక్స్
హైదరాబాద్

**FLUOROSIS... FLUOROSIS...**
*(Long Poem)*
**Dr. Roop kumar Dabbikar**
H.No: 5-5-212/5, Saikrupa Apartments
Flat No: 102, Patel Nagar
Nampally, Hyderabad-500 001
Mobile: 91778 57389

© Author

First Edition : December, 2011

For Copies : Palapitta Books
# 16-11-20/6/1/1
403, Vijayasai Residency
Saleem Nagar, Malakpet
Hyderabad - 500 036
Cell: 9848787284
palapittabooks@gmail.com

Printed at : Vipla Computer Services
(Designers & Multicolour Offset Printers)
Nallakunta, Hyderabad - 500 044
Ph: 040-27677078, 27676910
viplavision@gmail.com

Price : ₹ 30/-

# బోన్సాయి స్వగతం

లక్షల గొంతుకలు మీటుకుంటూ పారవలసిన నీటి పాట అపశ్రుతుల స్వరాల నాలాపిస్తూ జనం గొంతులో విలాప రాగాల తీర్థం పోస్తూ, విషపు ప్రవాహమై కాటువేస్తూ తెలంగాణలోని కొన్ని పల్లె ప్రాంతాల, జానపదుల జీవితాలను అతలాకుతలం చేస్తోంది. ప్రభుత్వాలెన్ని వచ్చినా, పథకాలెన్ని రూపొందించినా, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సెమినార్లు జరిపి శాస్త్ర పరిశోధనలు గావించినా ఆచరణలో ఫలితాలందని నిప్పుల ఎడారి తెలంగాణ. ఎడారి వాతావరణానికి దరిదాపుల్లోనున్నదని శాస్త్రీయ పరిశోధనలు హెచ్చరించాయి. సాంకేతికంగా ఎదిగినా, ప్రపంచీకరణ పేరుతో ప్రపంచ మంతా ఓ కుగ్రామంగా మారిందన్నా సామాన్య జనజీవనాలను కబళించే 'ఫ్లోరోసిస్' సర్పాన్ని నియంత్రించలేని శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానం, స్వార్థ, విషపూరిత రాజకీయ ఎత్తుగడలకు నిరసనగా ఈ చిన్న కావ్యం జనఘోషలా వినిపించాలని ఆరాటపడుతున్నా. కేవలం ఒక్క నల్లగొండ జిల్లాలోని 36 మండలాల్లో 850 గ్రామాల్లో గల దాదాపు ఎనిమిది లక్షలకు పైగా జనాభా 'ఫ్లోరోసిస్' చేత కాటు వేయబడింది. ఇంకను, పది లక్షలకు పైగా జనం ప్రాణాలు అధిక మాత్రలో నున్న ఫ్లోరైడ్ మిశ్రిత విషాన్ని (నీటిని) తాగుతూ మృత్యువు ఒడిలో ఊగిసలాడ డానికి సిద్ధమవుతున్నాయి. 165 గ్రామాల వరకు ఫ్లోరోసిస్ తీవ్రతను ఎదుర్కొంటున్నాయి. ఫ్లోరైడ్ దంతాల సంరక్షణకు, ఎముకల పటిష్టతకు చాలా అవసరమైనది. కాని దీని మోతాదు 1.00 PPM (Parts per million) కు త్రాగునీటిలో మించరాదు. కాని నల్లగొండ జిల్లాలోని కొన్ని గ్రామీణ ప్రాంతాలలో 10 PPM మోతాదును మించి 'ఫ్లోరైడ్' కలిగియున్నదన్నది కూడా వాస్తవం. ఆంధ్రప్రదేశ్‌లోని నల్లగొండ, మహబూబ్‌నగర్, ప్రకాశం జిల్లాల్లోనే కాదు భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలో కూడా ఈ మహమ్మారి తాండవమాడుతున్నది. కాని ఫ్లోరోసిస్ తీవ్రత నల్లగొండ జిల్లాలోని శివన్నగూడెం, ఎల్లారెడ్డిగూడెంలాంటి కొన్ని ప్రాంతాల్లో అధికంగా ఉందన్న విషయాన్ని ప్రపంచ దేశాలు గుర్తించాయి. అది నల్లగొండయైనా, మరే జిల్లాయైనా, మరే రాష్ట్ర ప్రాంతమైనా 'ఫ్లోరోసిస్' ప్రభావం మృత్యు తుల్యం. ఈ భూమి మీద పడగానే తల్లి ఒడిలోని భద్రతను కాక మృత్యువు ఒడిలో భాగంగా జీవితాలను లాగుకొస్తున్న విధి వంచితులకు ఈ నా కావ్యం మనఃపూర్వకంగా అంకితమిస్తున్నాను.

28-10-2011 **– డా॥ రూప్‌కుమార్ డబ్బీకార్**

# కృతజ్ఞతలు

ఇందులోని కొన్ని భాగాలను ప్రచురించిన వార్త (ఆదివారం), ఎక్స్‌రే,

నేటినిజం పత్రికా సంపాదకులకు

వ్రాతప్రతిని చదివి తగు సూచనలిచ్చి ప్రోత్సహించిన డా. నాళేశ్వరం శంకరం గారికి

ప్రచురణకు సహకరించి వెన్నుదన్నుగా నిలిచిన గుడిపాటి గారికి

నా కవిత్వాన్ని, నన్ను అభిమానించే సాహితీ మిత్రులందరికీ...

ఇంకను

నా సహచరి శ్రీమతి అరుంధతికి

చిరంజీవులు వారుణి, వింధ్యలకు



# 1

ఏమాయె! ఏమాయె!
నల్లగొండ బతుకులకు
వీణతంత్రులు తెగిపడినట్లు
ముడిపడిన పేగులాయె

రాజులు కట్టిన గోడలు
నేడు పెనుశిలలపైన శిథిలాలు
నాడు గాజులు చేసిన సవ్వడులు
నేడు వ్యథ నిండిన గీతికలు
చిక్కి శల్యమైన అస్థికలు
ఆడపడచుల దేహాలు
ఎండిన ఊట బావులు
తల్లుల కంటి 'చెలిమ'లు

లతీఫ్ 'షా'వలి మెట్లబావి
గిరకల సడి మూగబోయె
'అక్క చెలిమ' ఊట బావి
వోటికుండలా మిగిలిపోయె
'కొండ చెలిమ' ఓ కోనేరు

కొండెక్కిన దీపమాయె
తీయనైన జలధారలు
అవి కృష్ణాగోదావరులు
నాడు గంగామృత తీర్థాలు
నేడు అమ్మ కంటి కింద
ఎండిన కన్నీటి చారల జాడలు
అవి–
గాయపడిన గుండె
దుఃఖాశ్రువుల ఆనవాళ్ళు

చుక్క చుక్క నీటికోసం
బిందెలన్ని చిన్నబోయె
బావిపైన గిరకలన్ని
సడిలేక మూగబోయె
నీలగిరుల నడుమ
నిఖార్సైన నల్లగొండ
విషపు తడి చుక్కలతో
తడిలేని పుడమి ఒడలాయే
ఏమాయె! ఏమాయె!
'కాటు' పడిన బతుకులకు
వీణతంత్రులు తెగిపడినట్లు
ముడిపడిన పేగులాయే!

మబ్బులోని నీలం
రాలిపడిన నిప్పుకణం
రాతిలోని 'నీలం'
'ఫ్లోరైడ్' మిశ్రిత విషం
గ్రనైట్ శిలల రాజసం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1000**

* * *